DC తెలుగు
దక్కన్ డిజిటల్ మీడియా

# నడిరోడ్డుపై తల్లీ కొడుకుల దారుణ హత్య

### పాతకక్షలతోనే హత్య చేసినట్లు ఆరోపణలు

**సంగారెడ్డి, నవంబర్14 :** జిల్లాలో గురువారం దారుణం జరిగింది. ఓ వ్యక్తి నడిరోడ్డుపైనే తల్లీకొడుకులను కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని వీరభద్రకాలనీలో ఈ ఘటన జరిగింది. బిహార్ కు చెందిన నాగరాజు అనే వ్యక్తి తల్లీకొడుకలను కత్తితో పొడిచి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు యూపీకి చెందిన సరోజాదేవి (50), అనిల్ (30)గా గుర్తించారు. కాగా, పాత గొడవలే హత్యకు కారణమని స్థానికులు చెబుతున్నారు.

తన రెండేళ్ల కొడుకు చావుకు వీరు కారణమని అందుకే వారిని చంపినట్లు నిందితుడు నాగరాజు చెబుతున్నట్లు తెలుస్తోంది. తన భార్యపై కూడా మృతులిద్దరూ దాడి చేసేందుకు ఇంట్లోకి వచ్చినట్లు ఆరోపించాడు. కొడుకు చనిపోయిన రెండేళ్ల తర్వాత కక్ష పెంచుకుని గురువారం కత్తితో దాడి చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదే కారణమా.?, వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా.? అని విచారిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నడిరోడ్డుపై డబుల్ మర్డర్ జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**సంగారెడ్డి,నవంబర్14:**

సంగారెడ్డి జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. నారాయణ్‌ఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని.. వసతి గృహం పైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన హాస్టల్ సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

# రెండు లారీలు ఢీ........ క్యాబిన్‌లో ఇరుక్కపోయిన డ్రైవర్లు

### అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు

**భూపాలపల్లి, నవంబర్ 14 :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కురవి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శివారు తాట్యా తండా సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వారిని అతికష్టం మీద బయటకు తీశారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని దవాఖానకు తరలించారు. భూపాలపల్లి జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఇంచర్ల రాజు.. బొగ్గు లోడుతో పాల్వంచకు వెళుతున్నాడు. అదే సమయంలో భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన ఎండీ హైదర్ పాల్వంచలో బొగ్గు లోడును దింపి బూడిదతో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వీరిద్దరూ కురవి మండలం తాట్యాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీల ముందు భాగమైన క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు అందులో ఇరుక్కుపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వారిని బయటకు తీసేందుకు మూడు గంటలపాటు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వారిని లారీల్లోనుంచి బయటకు తీసుకురావడానికి యత్నించినప్పటీ వీలుకాకపోవడంతో జేసీబీల సహాయం తీసుకున్నారు. అయినా కష్టంగా మారడంతో వారిని అందులోనే ఉంచి ప్రథమచికిత్స అందించారు. 108 అంబులెన్స్ సిబ్బందితో సెలైన్ ఎక్కించారు. అనంతరం గ్యాస్ కట్టర్లను తెప్పించి క్యాబిన్లను కట్ చేసి వారిని బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను మహబూబాబాద్? ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఎంజీఎం హాస్పిటల్‌కు, అటునుంచి ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కారును ఢీకొన్న బస్సు

### ప్రమాదంలో తల్లీకూతురు మృతి

**తిరుపతి, నవంబర్14 :**
కారును బస్సు ఢీకొనడంతో తల్లి కూతురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన తిరుపతి రూరల్ మండలం పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి వేదాంతపురం (ఆర్‌సి పురం జంక్షన్) వద్ద గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎంఆర్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు? పుల్లంపేట మండలం రంగంపల్లికి చెందిన సావిత్రి (80) వేదాంతపురంలోని ఆమె కుమారుడు రాజశేఖర్ రాజు ఇంటి గృహప్రవేశానికి తన కుమార్తెలు సంగీత (38) జ్యోతి, లక్ష్మి దేవిలతో కలిసి గురువారం తెల్లవారుజామున కారులో బయలుదేరారు. ఆర్‌సిపురం క్రాస్ వద్ద హైవేపై రోడ్డు దాటుతుండగా నల్గొండ వైపు నుండి బెంగళూరు వైపు వెళుతున్న ప్రయివేట్ బస్సు వేగంగా వచ్చి కారును ఢ కొట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో క్షతగాత్రులను ప్రయివేట్ ఆస్పతికి తరలించారు. చికిత్స పొందుతూ సావిత్రి, సంగీత మృతి చెందారు. జ్యోతి, లక్ష్మి దేవిలకు చికిత్స పొందుతున్నారు. రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్ ఎ సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# మొరం కోసం వెళ్లి.. తిరిగిరాని లోకాలకు... గుంతలోపడి మహిళ మృతి

**ఆదిలాబాద్, నవంబర్ 14 :**
మొరం కోసం తీసిన గుంత ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ముగ్గురి ప్రాణాల మీదకు తెచ్చింది. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..బంగారిగూడకు చెందిన పలువురు మహిళలు గురువారం ఆటోలో పత్తి ఏరడానికి బయలుదేరారు. కాగా, ప్రమాదవశాత్తు డంపింగ్ యార్డ్ వద్ద మొరం కోసం తవ్విన గుంతలో ఆటో పడిపోవడంతో సవిత అనే మహిళ మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సవిత మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గంజాయి తాగుతూ పట్టుబడ్డ విద్యార్థులు

**వరంగల్,నవంబర్14:**
వరంగల్ జిల్లాలోని ఎస్సార్ యూనివర్సిటీలో గంజాయి కలకలం రేపింది. గంజాయి తాగుతూ ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. గంజాయి సేవిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం యూనివర్సిటీకి వెళ్లిన నార్కోటిక్ టీమ్.. ఐదుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హాస్టల్ గదుల్లో సోదాలు చేసి నిల్వ ఉన్న గంజాయి నార్కోటిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తాగుతూ పట్టుబడ్డ విద్యార్థులను నార్కోటిక్ బ్యూరో పోలీసులు హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. క్యాంపస్‌లో విద్యార్థులు గంజాయి తాగుతూ పట్టుబడటంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్14 :** ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహంకాళి పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి వందల సంఖ్యలో ఫేక్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా హైదరాబాద్ నగరానికి చెందిన వారిగా గుర్తించామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ముఠా సభ్యులు ఫేక్ సర్టిఫికెట్లతో పాస్‌పోర్ట్‌లు సృష్టించి పలువురిని విదేశాలకు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి వద్ద కొందరు యువతీ, యువకులు పాస్‌పోర్టులు తీసుకున్నారని తెలిపారు. నిందితుల నుంచి వందలాది ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. గెజిటెడ్ ఆఫీసర్ల పేర్లతో నకిలీ స్టాంప్‌లు సృష్టించారని వాటినీ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను ఎలగం రాజ్ కుమార్, మహబూబ్, రాచమల్ల విజయలక్ష్మి, కూరపాటి పల్లవి, బండి శంకర్, గిరిరాజ్ అనిల్ కుమార్‌గా గుర్తించామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. పట్టుకున్న ఆరుగురు నిందితుల నుంచి ఫేక్ డాక్యుమెంట్లు తయారు చేసే మిషన్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. అలాగే ఆరుగురినీ అరెస్టు చేశామని నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

సంగారెడ్డి, నవంబర్14 : సంగారెడ్డి జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించింది. నారాయణ్‌ఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని.. వసతి గృహం పైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన హాస్టల్ సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

# అక్రమ సంబంధంపై ఆగ్రహం

### భర్తను అడ్డు తొలగించుకునేందుకు హత్య

**నాగర్‌కర్నూల్, నవంబర్14 :** నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని మహాత్మగాంధీ కాలనీ తండాలో పొలం వద్ద రాజునాయక్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు విచారణలో విస్తుపోయే విషయాలు తెలిశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని అతని భార్య ప్రియునితో కలిసి భర్తను చంపించినట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాత్మాగాంధీ కాలనీ తండాకు చెందిన రాజునాయక్ అదే తండాకు చెందిన హిమబిందును తొమ్మిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ బాబు, పాప సంతానం. ఇలా సాగుతున్న క్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం క్లళెంచెరువు తండాకు చెందిన చంటి..
మహాత్మాగాంధీ కాలనీ తండాలో తన మేనమామ ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలోనే హిమబిందుతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఏడాదిగా వీరి తతంగం నడుస్తుండగా.. ఈ విషయం భర్త రాజునాయక్‌కు తెలిసి ఇద్దరినీ తీవ్రంగా మందలించాడు. దీంతో తన భర్తను అడ్డు తొలగించుకోవాలని హిమబింధు భావించింది. ఈ నెల 7న రాజునాయక్ వేరుశనగ తోటలో ఉండగా.. ప్రియుడి చంటి, అతని స్నేహితుడు రాకేశ్, హిమబిందు కలిసి అతనిపై సుత్తితో దాడి చేసి చంపేశారు. మృతదేహాన్ని కొద్దిదూరంలో పడేశారు. తండ్రి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# మొరం కోసం వెళ్లి.. తిరిగిరాని లోకాలకు... గుంతలోపడి మహిళ మృతి

**ఆదిలాబాద్, నవంబర్ 14 :** మొరం కోసం తీసిన గుంత ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మరో ముగ్గురి ప్రాణాల మీదకు తెచ్చింది. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..బంగారిగూడకు చెందిన పలువురు మహిళలు గురువారం ఆటోలో పత్తి ఏరడానికి బయలుదేరారు. కాగా, ప్రమాదవశాత్తు డంపింగ్ యార్డ్ వద్ద మొరం కోసం తవ్విన గుంతలో ఆటో పడిపోవడంతో సవిత అనే మహిళ మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సవిత మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన లింగంపేట ఎస్ఐ

కామారెడ్డి, నవంబర్ 14 : కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్ఐ అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిసింది. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నాలుగు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్ఐ ఏసీబీకి చిక్కగా..వారం తిరగకముందే మరో ఎస్ఐ ఏసీబీకి పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశమైంది. మరోవైపు జిల్లాలో ఏసీబీ వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు

### అప్రమత్తమైన పోలీసులు

**ముంబై, నవంబర్ 14 :** ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయాన్ని పేల్చేసేందుకు కుట్ర జరుగుతోందంటూ మధ్యాహ్నం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ కాల్ వచ్చింది. అజర్‌బైజాన్‌కు వెళ్తున్న మహమ్మద్ అనే ప్రయాణికుడు విమానంలో పేలుడు పదార్థాలను తీసుకెళ్తున్నట్లు సదరు కాలర్ హెచ్చరించాడు. బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ వెంటనే సహార్ పోలీసులను అప్రమత్తం చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయం ఆవరణలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే అమనతుల్లాఖాన్‌కు ఊరట

### మనిలాడరింగ్ కేసులో బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, నవంబర్ 14 :** ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్‌కు భారీ ఊరట దక్కింది. మనీలాండరింగ్ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అమనతుల్లా ఖాన్, ఇతరులపై ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు నిరాకరించింది. ఈ మేరకు ఎమ్మెల్యేను జైలు నుంచి విడుదల చేయాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఢిల్లీ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా ఉన్న కాలంలో జరిగిన నియామకాల్లో భారీగా అక్రమాలు జరిగాయంటూ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్‌పై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అమనతుల్లా ఢిల్లీ వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఉన్నప్పుడు (2018-2022) చట్టవిరుద్ధంగా సిబ్బందిని నియమించారని, బోర్డు ఆస్తులను పారదర్శకత లేకుండా లీజుకు ఇచ్చారని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈడీ అధికారులు ఆయనను 13 గంటలపాటు విచారించిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. అయితే అప్పట్లో ఢిల్లీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. రూ.15 వేల పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. కాగా, ఆయన జైలు విడుదల కాగానే మరోసారి విచారణకు రావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేసింది.